మైనింగ్ నిషేధిత జాబితాలో పంచదార్ల కొండ

- **హైకోర్టుకు తెలిపిన ప్రభుత్వం**

ప్రజాశక్తి-అమరావతి

అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం పంచదార్ల కొండ పరిధి మొత్తాన్ని మైనింగ్ నిషేధిత ప్రాంతంగా (నో మైనింగ్ జోన్) ప్రకటిస్తూ జిఓ జారీ చేశామని హైకోర్టుకు రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. ఈ మేరకు రాష్ట్రం తరపున ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది యతీంద్ర దేవ్ మంగళవారం ధర్మాసనం ముందు నివేదించారు. కొండ ప్రాంతంలో మైనింగ్ కార్యకలాపాలను పూర్తిగా నిలిపేశామన్నారు. మొత్తం మూడు మైనింగ్ లీజులు మంజూరు కాగా, ఒక కంపెనీ మైనింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తుండగా వాటిని పూర్తిగా నిలిపివేశామని, మరో రెండు మైనింగ్ లీజులకు సంబంధించి ఇప్పటి వరకు కార్యకలాపాలు ప్రారంభం కాలేదని తెలిపారు. ఈ నేపథ్యంలో మైనింగ్ లీజులు ఎందుకు రద్దు చేయకూడదో వివరణ ఇవ్వాలని రెండు సంస్థలకు నోటీసులు జారీ చేశామని పేర్కొన్నారు. లీజుల రద్దుకు సంబంధించి పురోగతిని తెలియజేసేందుకు సమయం ఇవ్వాలని కోరారు. ఈ వివరాలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం విచారణను వాయిదా వేసింది. ఈ మేరకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లీసాగిల్, జస్టిస్ చల్లా గుణరంజన్‌తో కూడిన ధర్మాసనం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. రాంబిల్లి మండలం పంచదార్ల కొండ వద్ద మైనింగ్ లీజు మంజూరు చేయడాన్ని సవాల్ చేస్తూ అప్పారాయుడుపాలెం గ్రామానికి చెందిన ఉప్పులూరి నాయుడు హైకోర్టులో పిల్ దాఖలు చేశారు.

డిఎస్‌సి అక్రమాలపై పక్కా సాక్ష్యాధారాలు

- **ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎంపి భరత్**

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

డిఎస్‌సి నియామకాల్లో పెద్దయెత్తున అవకతవకలు, అవినీతి చోటుచేసుకున్నాయని పక్కా ఆధారాలతో సహా బయటపెట్టినా కూటమి ప్రభుత్వం బుకాయింపు చర్యలకే పరిమితమైందని ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎంపి మార్గాని భరత్ విమర్శించారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో డిఎస్‌సి అంశంపై వారు మంగళవారం మీడియాతో మాట్లాడారు. ఇదే అంశంపై ఆరె శ్యామల, కొండా రాజీవ్‌గాంధీ కూడా మాట్లాడారు. డిఎస్‌సి అక్రమాలపై దాదాపు 3.3 లక్షల నిరుద్యోగుల తరపున జూన్ నుంచి పోరాడుతున్నామన్నారు. కూటమి ప్రభుత్వం మెగా డిఎస్‌సిలో చేసిన మోసాలు పూర్తి సాక్ష్యాధారాలతో బయటపడటంతో సమాధానం చెప్పుకోలేక, ఇద్దరు ఐఎఎస్ అధికారులను మీడియా ముందుకు నెట్టి వారితో పచ్చి అబద్ధాలు చెప్పిస్తున్నారని విమర్శించారు. జిఓలకు ఎలాంటి సవరణలు చేయకుండా, ఇష్టారాజ్యంగా మినహాయింపులిస్తూ ఇచ్చిన నియామకాలను ఎలా ఆమోదిస్తారని వారు ప్రశ్నించారు. ఉద్యోగాల కుంభకోణంపై వెంటనే సిబిఐతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. పేపర్ లీక్ చేసిన నవీన్ అనే వ్యక్తికి ఫస్ట్ ర్యాంకు వచ్చినా ఉద్యోగం ఇవ్వకుండా దాచిపెట్టడం వెనుక పెద్ద కుట్ర ఉందని తెలిపారు. జూడోలో ఫేక్ సర్టిఫికెట్లు సృష్టించి ఉద్యోగాలు పొందారని ఆధారాలతో సహా నిరూపించినా ఏడాదిగా ప్రభుత్వం ఏం చేస్తుందో చెప్పాలన్నారు. స్కిల్ స్కామ్‌కి మించి లోకేష్ మెగా డిఎస్‌సి స్కామ్ చేస్తూ తండ్రికి తగ్గ తనయుడు అనిపించుకున్నారని విమర్శించారు.

సుస్థిర అభివృద్ధితో ముందుకు..!

- **నాయకత్వ సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

నాయకత్వ సదస్సులో ప్రసంగిస్తున్న టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు

సుస్థిర అభివృద్ధితో రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోవడమే తమ లక్ష్యమని ముఖ్యమంత్రి, టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. మంగళగిరిలోని టిడిపి కేంద్ర కార్యాలయంలో జరుగుతున్న నాయకత్వ సదస్సులో రెండవ రోజైన మంగళవారం ఆయన సుస్థిర అభివృద్ధి అనే అంశంపై మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి ప్రాంతంలో అభివృద్ధి, సంపద సృష్టి, ఉపాధి అవకాశాలు పెంచేలా ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర స్థూల దేశీయోత్పత్తి రూ.20.35 లక్షల కోట్లుగా ఉందని చంద్రబాబు తెలిపారు. 15 నుంచి 20 కీలక రంగాల్లో రాష్ట్ర స్థూల దేశీయోత్పత్తిని పెంచేలా నియోజకవర్గాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని చెప్పారు. నియోజకవర్గ స్థూల దేశీయోత్పత్తిలో విజయవాడ సెంట్రల్, పాలకొల్లు, మండపేట, చిలకలూరిపేట, నెల్లూరు సిటీ, తణుకు ప్రాంతాలు ముందంజలో ఉన్నాయన్నారు. అభివృద్ధి ఫలితాలను ప్రజల వద్దకు తీసుకెళ్లి సానుకూల అభిప్రాయం పెంచాలని అన్నారు. రాష్ట్రానికి గూగుల్ వంటి సంస్థలు రావడం ఇతర రాష్ట్రాల్లో అసూయకు కారణమైందని, రాష్ట్రంలో కొందరు వ్యక్తులు కుట్రలు చేస్తూ వాటిని అడ్డుకునే ప్రయత్నం చేశారని అన్నారు.

ఎల్‌నినో ప్రభావం ఉన్నప్పటికీ ఈ ఏడాది గోదావరి నుంచి సుమారు వెయ్యి టిఎంసిల నీరు సముద్రంలోకి వెళ్లిందని తెలిపారు. అందులో కనీసం 300 టిఎంసిలను వినియోగించుకోగలిగితే రాష్ట్ర పరిస్థితుల్లో గణనీయమైన మార్పు తీసుకురావచ్చని వెల్లడించారు. మూడేళ్లలో రూ.35 వేల కోట్లతో రాష్ట్రంలోని 36 ప్రాజెక్టులను పూర్తి చేస్తామని ప్రకటించారు. గోదావరి పుష్కరాలకు ముందే పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామన్నారు. వంశధార, గోదావరి, కృష్ణా, తుంగభద్ర, కావేరి, పెన్నా నదులను అనుసంధానం చేస్తే రాష్ట్రంలోని అన్ని ప్రధాన జలాశయాలను నింపుకునే అవకాశం ఉంటుందని వివరించారు. వెలిగొండలో ఈ సీజన్‌లో 10.7 టిఎంసిల నీటిని నిల్వ చేస్తున్నామని, వచ్చే ఏడాది 50 టిఎంసిల వరకు నిల్వ చేస్తామని తెలిపారు. పోలవరం రెండో దశ పూర్తయితే 190 టిఎంసిల వరకు నీటిని నిల్వ చేసుకోవచ్చని, బొల్లాపల్లి ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే మరో 350 టిఎంసిల నిల్వ సామర్థ్యం సాధ్యమవుతుందని చెప్పారు. కడప జిల్లాలోని ప్రాజెక్టుల ద్వారా దాదాపు 100 టిఎంసిల నీటిని నిల్వ చేసుకునే అవకాశం ఉందని, నెల్లూరు జిల్లాలో సోమశిల, కండలేరు జలాశయాలు ఉన్నాయని తెలిపారు. రాష్ట్రంలోని ప్రాజెక్టులన్నీ పూర్తయితే 1,250 నుంచి 1,400 టిఎంసిల వరకు నీటిని నిల్వ చేసుకునే సామర్థ్యం ఏర్పడుతుందని, తద్వారా రాష్ట్ర అభివృద్ధి దిశనే మార్చగలమని చంద్రబాబు పేర్కొన్నారు.

భూగర్భ జలాల పెంపుపైనా దృష్టి

బయటి ప్రాంతాల నుంచి నదుల ద్వారా నీటిని తీసుకురావడం ఎంత ముఖ్యమో, స్థానికంగా కురిసే వర్షపు నీటిని భూగర్భ జలాలుగా మార్చడం కూడా అంతే ముఖ్యమని చంద్రబాబు నాయుడు చెప్పారు. భూగర్భ జలాలు పెరిగితే వ్యవసాయానికి విద్యుత్‌పై ప్రభుత్వం భరించే సబ్సిడీ వ్యయం తగ్గుతుందని, విద్యుత్ ప్రసార ఖర్చులు కూడా తగ్గే అవకాశం ఉంటుందని వివరించారు. గత 30 ఏళ్లలో దేశంలో ఊహించని స్థాయిలో మార్పులు వచ్చాయన్నారు. సాస్కి, ప్రభుత్వ నిధులు, నాబార్డ్ తదితర వనరుల నుంచి వచ్చే నిధులను సమర్థంగా వినియోగించుకునేందుకు ఇప్పటికే రూపకల్పన చేసుకున్నామని చెప్పారు.

రాష్ట్రవ్యాప్తంగా విజయవంతమైన అభివృద్ధి నమూనాలను రూపొందించుకోవాలని సూచించారు. ఆలోచనా విధానం మారితే ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేయవచ్చన్నారు. కుప్పం సమీపంలో జాతీయ రహదారికి దగ్గరగా పారిశ్రామిక ప్రాంతాన్ని ఏర్పాటు చేశామని, దాని ద్వారా రూ.30 వేల కోట్ల పెట్టుబడులను ఆకర్షించామని తెలిపారు. 'ఒక కుటుంబం–ఒక పారిశ్రామికవేత్త' విధానాన్ని పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తే అభివృద్ధి మరింత వేగవంతమవుతుందన్నారు. అవకాశాలను అందిపుచ్చుకునేలా ఆలోచనా విధానాన్ని మార్చుకోవాలని చంద్రబాబు సూచించారు. రాష్ట్ర స్థాయి అభివృద్ధి లక్ష్యాలను నియోజకవర్గ స్థాయికి తీసుకెళ్లి, ప్రతి ప్రాంతంలో పెట్టుబడులు, ఉపాధి, నీటి వనరులు, మౌలిక వసతులు పెంచడం ద్వారా సుస్థిర అభివృద్ధి సాధించాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. ఈ సదస్సులో పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు నారా లోకేష్, రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, కేంద్ర మంత్రి కె.రామ్మోహన్ నాయుడు, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రులు నిమ్మల రామానాయుడు, డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, అనిత, సంధ్యారాణి తదితరులు

స్మార్ట్ మీటర్లు, భూ కేటాయింపులు, సోలార్ ఒప్పందాలపై..

సమగ్ర దర్యాప్తు చేపట్టాలి

- **రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఇఎఎస్.శర్మ లేఖ**

ప్రజాశక్తి- ఎంవిపి కాలనీ

రాష్ట్రంలో స్మార్ట్ మీటర్ల కాంట్రాక్టుల రద్దు, ఇండోసోల్‌కు భూ కేటాయింపులు, అదాని సోలార్ పవర్ ఒప్పందాలకు సంబంధించి పలు అంశాలపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని కేంద్ర ప్రభుత్వ పూర్వ కార్యదర్శి ఇఎఎస్.శర్మ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్‌ను కోరారు. ఈ మేరకు ఆయనకు లేఖ రాశారు. అందులోని వివరాలను మంగళవారం మీడియాకు వెల్లడించారు. రాష్ట్రంలోని మూడు విద్యుత్ పంపిణీ సంస్థలు (డిస్కామ్‌లు) షిర్డీ సాయి కంపెనీకి సంబంధించిన స్మార్ట్ మీటర్ల కాంట్రాక్టులను రద్దు చేసిన అనంతరం సదరు కంపెనీకి సుమారు రూ.2,500 కోట్లు చెల్లించాయని తెలిపారు. అందులో ఒక్క ఎపిఇపిడిసిఎల్ నుంచే రూ.764 కోట్లు చెల్లించారని పేర్కొన్నారు. అంత భారీ మొత్తాన్ని ఏ ప్రాతిపదికన ప్రైవేటు సంస్థకు చెల్లించాల్సి వచ్చిందో ప్రభుత్వం ప్రజలకు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ చెల్లింపుల భారం చివరకు విద్యుత్ వినియోగదారులపైనే పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇండోసోల్ ప్రాజెక్టుకు సంబంధించి గత వైసిపి ప్రభుత్వ హయాంలో జిఓ నెంబర్ 66, 4 ద్వారా నెల్లూరు జిల్లాలో భూములు కేటాయించిన విషయాన్ని శర్మ ప్రస్తావించారు. అప్పట్లో ప్రతిపక్షంలో ఉన్న టిడిపి ఈ భూ కేటాయింపులను తీవ్రంగా వ్యతిరేకించిందని గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రస్తుత ప్రభుత్వం జిఓ 43 ద్వారా ఆ జిల్లాలోని ఉలవపాడు మండలం 16 గ్రామాల పరిధిలో 8,348 ఎకరాలకుపైగా భూములతోపాటు ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలంలో వ్యవసాయ భూములను ఇండోసోల్ ప్రాజెక్టు కోసం సేకరిస్తోందని, ఈ విషయంలో ప్రభుత్వాల వైఖరిలో స్పష్టమైన ద్వంద్వ ప్రమాణాలు కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో కుదిరిన అదాని సోలార్ పవర్ ఒప్పందంలో వైసిపి నాయకులకు అనుచిత చెల్లింపులు చేయడానికి ప్రయత్నించారన్న ఆరోపణలపై అమెరికా కోర్టులో కేసు నమోదైన అంశాన్ని కూడా ఆయన లేఖలో ప్రస్తావించారు. ఈ ఒప్పందంపై సమగ్ర విచారణ జరపాలని గతంలో కోరినప్పటికీ ప్రభుత్వం స్పందించలేదని తెలిపారు. షిర్డీ సాయి, అదాని సంస్థలకు గత ప్రభుత్వం కాంట్రాక్టులు కేటాయించిన విధానం, స్మార్ట్ మీటర్ల కాంట్రాక్టుల రద్దు అనంతరం రూ.2,500 కోట్ల చెల్లింపులు, గత ప్రభుత్వ హయాంలో ఇండోసోల్‌కు జరిగిన భూ కేటాయింపులు, ప్రస్తుత ప్రభుత్వం నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో ఇండోసోల్ 30 గిగావాట్ల ప్రాజెక్టు కోసం భూములు, ఖనిజ వనరుల కేటాయింపులపై పూర్తిస్థాయి దర్యాప్తు జరిపించాలని శర్మ కోరారు. ఈ అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి సమగ్ర విచారణ చేపట్టకపోతే కేంద్ర దర్యాప్తు సంస్థలను ఆశ్రయిస్తానని పేర్కొన్నారు.

పత్తి కొనుగోళ్లకు కొత్త మార్గదర్శకాలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో రానున్న సీజన్లలో పత్తి కొనుగోళ్ల కోసం ప్రామాణిక మార్గదర్శకాలను (ఎస్‌ఒపి) ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో సిసిఐ గుర్తించిన మార్కెట్ యార్డులు, జిన్నింగ్ మిల్లుల్లో పత్తి కొనుగోళ్లు జరుగుతాయని, జిల్లా సంయుక్త కలెక్టర్లు, సిసిఐ జనరల్ మేనేజర్ లేదా బ్రాంచ్ మేనేజర్, వ్యవసాయ మార్కెటింగ్ అధికారులు సమన్వయంతో జిన్నింగ్ మిల్లులను కొనుగోలు కేంద్రాలుగా గుర్తించి నోటిఫై చేస్తారని తెలిపింది. పత్తి రైతుల గుర్తింపును వ్యవసాయ శాఖకు చెందిన ఆధార్ ఆధారిత ఇ-పంట నమోదు వివరాల ఆధారంగా చేపట్టనున్నారు. రైతులు 'కపాస్ కిసాన్' యాప్ లేదా సిసిఐ పత్తి కొనుగోలు వ్యవస్థలో స్లాట్, సమయాన్ని ముందుగా బుక్ చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. మండలాల వారీ పత్తి దిగుబడి, ఏరుకునే కాలాలను చేయనున్నట్లు తెలిపారు. ఈ వివరాల ఆధారంగానే రైతు సాగు విస్తీర్ణం, ఎకరాకు దిగుబడి, ఏరుకునే దశల ప్రకారం కొనుగోలు చేయాల్సిన పత్తి పరిమాణాన్ని నిర్ణయిస్తారు. కొనుగోలు కేంద్రాలకు పత్తిని వదులుగా తీసుకురావాలని, స్లాట్ బుకింగ్, మార్కెట్ యార్డు లేదా జిన్నింగ్ మిల్లులో పత్తి విక్రయించే సమయంలో రైతులు ఆధార్ కార్డుతో పాటు పట్టాదారు పాస్ బుక్ కలిగి ఉండాలని పేర్కొంది. పత్తి విక్రయానికి సంబంధించిన చెల్లింపులను సిసిఐ ఆధార్‌తో అనుసంధానమైన రైతుల బ్యాంకు ఖాతాల్లోనే ఆన్‌లైన్ ద్వారా జమ చేయనుంది. మార్కెట్ యార్డుల్లోని నిర్మాణాలు, పత్తి నిల్వలకు బీమా చేయాలని పేర్కొంది. కాగా పత్తి ఎంఎస్‌పి కొనుగోళ్లను పర్యవేక్షించేందుకు ప్రతి జిల్లాలో జిల్లా స్థాయి కమిటీని ఏర్పాటు చేయనున్నారు. జిల్లా సంయుక్త కలెక్టర్ ఛైర్మన్‌గా, జిల్లా వ్యవసాయ వాణిజ్య మార్కెటింగ్ అధికారి కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. వ్యవసాయశాఖ సంయుక్త సంచాలకుడు, అదనపు పోలీసు సూపరింటెండెంట్, జిల్లా అగ్నిమాపక అధికారి, సిసిఐ ప్రతినిధులు, రవాణాశాఖ ఉప కమిషనర్, పత్తి వ్యాపార ప్రతినిధులు సభ్యులుగా ఉంటారు.

కర్నూలులో హైకోర్టు బెంచ్ కోరుతూ పిల్

ప్రజాశక్తి-అమరావతి

కర్నూలులో శాశ్వత హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేసేలా ఆదేశాలివ్వాలని కోరుతూ దాఖలైన ప్రజాహిత వ్యాజ్యంపై హైకోర్టు మంగళవారం విచారణ జరిపింది. ఇదే వ్యవహారానికి సంబంధించిన ఇతర ప్రజాహిత వ్యాజ్యాలతో ప్రస్తుత పిల్‌ను జత చేయాలని రిజిస్ట్రీని ఆదేశించింది. విచారణను వాయిదా వేసింది. ఈ మేరకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లీసా గిల్, జస్టిస్ చల్లా గుణరంజన్‌తో కూడిన ధర్మాసనం ఉత్తర్వులిచ్చింది. ఎపి పునర్విభజన చట్టంలోని సెక్షన్ 313 ప్రకారం కర్నూలులో శాశ్వత హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేసేలా కేంద్ర న్యాయశాఖ, రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ అనంతపురం పట్టణానికి చెందిన న్యాయవాది జె నారాయణస్వామి హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. ఈ పిల్ విచారణకు రాగా, పార్టీ ఇన్ పర్సన్ నారాయణస్వామి వాదనలు వినిపిస్తూ.. హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలని శాసనసభలో తీర్మానం ఆమోదించారని తెలిపారు.

భోగాపురం ఎయిర్‌పోర్టుకు రవాణా సౌకర్యాల వివరాలు వివరించండి

ప్రజాశక్తి-అమరావతి

విశాఖ నగరం నుంచి భోగాపురంలోని అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకునేందుకు ఏర్పాటు చేసిన రవాణా సౌకర్యాల వివరాలను సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ఎన్ని విమానాలు రాకపోకలు సాగిస్తున్నాయి, విమానాల సమయాలకు అనుగుణంగా బస్సులు అందుబాటులో ఉన్నాయా, ఏయే సమయాల్లో బస్సులు నడుపుతున్నారో కూడా తెలియజేయాలని పేర్కొంది. ఈ మేరకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లీసా గిల్, జస్టిస్ చల్లా గుణరంజన్‌తో కూడిన ధర్మాసనం మంగళవారం ఉత్తర్వులిచ్చింది. విశాఖపట్నం ఎయిర్‌పోర్టులో కమర్షియల్ విమాన సర్వీసులను నిలిపివేయడంతో పాటు భోగాపురంలోని అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి కార్యకలాపాలు నిర్వహించేందుకు వీలుగా కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వశాఖ ఈ ఏడాది జులై 28న జారీ చేసిన నోటిఫికేషన్‌ను సవాల్ చేస్తూ రిటైర్డు ఐఆర్ఎస్ అధికారి ఎం రామారావు సహా ముగ్గురు హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. పిటిషనర్ల తరపున న్యాయవాది వాదిస్తూ.. భోగాపురం విమానాశ్రయానికి చేరుకునేందుకు సరైన రవాణా సౌకర్యం లేదని తెలిపారు. విశాఖ నుంచి భోగాపురం ఎయిర్‌పోర్టును కలుపుతూ చేపట్టిన రోడ్ల నిర్మాణం పూర్తికాలేదన్నారు. విశాఖపట్నం విమానాశ్రయం నుంచి అర్ధాంతరంగా కార్యకలాపాలు నిలిపివేయడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు.

డిఎస్‌సి అవకతవకలపై సమగ్ర విచారణ

- **ఎస్‌ఎఫ్‌ఐ డిమాండ్**

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

డిఎస్‌సి స్పోర్ట్స్ కోటా ఉద్యోగాల భర్తీలో అవకతవకల ఆరోపణలపై సమగ్ర, నిష్పక్షపాత విచారణ జరిపించి వాస్తవాలను ప్రజల ముందుంచాలని ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పి రామ్మోహన్, కె ప్రసన్న కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వం ఒకవైపు ఎలాంటి అవకతవకలు జరగలేదని చెబుతూనే, మరోవైపు కొంతమందిని అరెస్టు చేయడం, పలు ఘటనలపై విచారణకు ఆదేశించడం అనుమానాలకు తావిస్తోందని పేర్కొన్నారు. ఎంపికైన అభ్యర్థుల విజయ స్టోరీలను మంత్రులు, ఎమ్మెల్యేలు తమ సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయడం ద్వారా సమస్యను పక్కదారి పట్టించే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. ఎంపికైన అభ్యర్థులపై ఎలాంటి వ్యతిరేకత లేదని, అన్యాయానికి గురైన అభ్యర్థులకు న్యాయం చేయడమే తమ డిమాండ్ అని స్పష్టం చేశారు. డిఎస్‌సి, స్పోర్ట్స్ కోటా నియామకాల్లో పారదర్శకత లోపిస్తే ఏళ్ల తరబడి కష్టపడి చదివి, లక్షలాది రూపాయలు ఖర్చు చేసిన నిరుద్యోగ అభ్యర్థులకు తీవ్ర నష్టం జరుగుతుందని తెలిపారు. ఒక్క అభ్యర్థికి జరిగిన అన్యాయం వారి భవిష్యత్తుపై ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం, ఆరోపణలపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తేవాలన్నారు. అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుని అర్హులైన అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కాకినాడలో పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులు తమ సమస్యల పరిష్కారానికి శాంతియుతంగా ఆందోళన చేస్తుంటే వారిపై కేసులు నమోదు చేయడం, అరెస్టులకు పాల్పడటం దుర్మార్గమని పేర్కొన్నారు. నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం వారిపై పోలీసు కేసులు పెట్టడం సరికాదని హితవు పలికారు. తక్షణమే అభ్యర్థులతో చర్చించి వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేసి, అభ్యర్థులపై నమోదు చేసిన కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగుల గొంతుకను అణచివేసే చర్యలను ప్రభుత్వం మానుకోవాలని హితవు పలికారు.

Piramal Finance

సమోదిత కార్యాలయ చిరునామా: యూనిట్ నెం.601, 6వ అంతస్తు, పిరమాల్ అమితి భవనం,
పిరమల్ అగస్త్య కార్పొరేట్ పార్క్, కమాని జంక్షన్, ఫైర్ స్టేషన్ ఎదురుగా, ఎల్.బి.ఎస్ మార్గ్,
కుర్లా (పశ్చిమ), ముంబై-400 070.
CIN: L65910MH1984PLC032639, వెబ్ సైట్:- www.piramalfinance.com

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13(2) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 3(1) ప్రకారం. కింద సంతకం చేసిన నేను, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) కింద పిరమల్ ఫైనాన్స్ లిమిటెడ్ (పిఎఫ్ఎల్) (పూర్వం పిరమల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్) యొక్క అధీకృత అధికారిని. సదరు చట్టంలోని సెక్షన్ 13(12) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 3 కింద సంక్రమించిన అధికారాలను ఉపయోగించి, అధీకృత అధికారి సదరు చట్టంలోని సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసులను జారీ చేశారు. ఈ నోటీసులలో, కింద ఇవ్వబడిన సంబంధిత డిమాండ్ నోటీసు(ల)లో పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించమని కింది రుణగ్రహీత(ల)ను ("సదరు రుణగ్రహీత(లు)") కోరారు. పైన పేర్కొన్న విషయానికి సంబంధించి, సదరు రుణగ్రహీత(లు) ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోపు పిఎఫ్ఎల్ ఇక్కడ క్రింద సూచించిన మొత్తాలను, సదరు డిమాండ్ నోటీసు(ల)లో వివరించిన అదనపు వడ్డీతో కలిపి, క్రింద పేర్కొన్న తేదీ(ల) నుండి చెల్లింపు మరియు/లేదా వసూలు తేదీ వరకు చెల్లించవలసిన మొత్తాన్ని చెల్లించాలని ఇందుమూలంగా మరోసారి నోటీసు ఇవ్వబడును. ఈ మొత్తం, సదరు రుణగ్రహీత(లు) ద్వారా అమలు చేయబడిన ఇతర పత్రాలు/రాతప్రతులు ఏవైనా ఉంటే, వాటితో కలిపి చదవబడిన రుణ ఒప్పందం ప్రకారం చెల్లించదగినది. రుణాన్ని సక్రమంగా తిరిగి చెల్లించడానికి భద్రతగా, సదరు రుణగ్రహీత(లు) వరుసగా ఈ క్రింది ఆస్తులను పిఎఫ్ఎల్‌కు తాకట్టు పెట్టారు.

క్ర. సం.	రుణగ్రహీత(లు)/హామీదారు(లు) పేరు	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం ఎన్‌పిఎ తేదితో పాటు	హామీ ఆస్తి వివరణ (స్థిరాస్తి)
1.	(తుని బ్రాంచ్ యొక్క LC NO. BLSA000340A3) మూసా వరప్రసాద్ (రుణగ్రహీత) మూసా సుధారాణి (సహ-రుణగ్రహీత 1)	తేది: 17-08-2026/ రూ. 20,67,795/- (రూ. ఇరవై లక్షల అరవై ఏడు వేల ఏడు వందల తొంభై ఐదు మాత్రమే) ఎన్‌పిఎ (03-08-2026)	ఇంటి నెం. 31-85, వార్డు నెం. 20, ఏరియా అడ్మినిస్ట్రేషన్ 1340.0, సర్వే నెం.98/2బి, పాయకరావుపేట, విశాఖపట్నం, 531126
2.	(శ్రీకాకుళం బ్రాంచ్ యొక్క LC NO. HLSA0007C0D2) శంభన రాజేష్ (రుణగ్రహీత) శంభన దివ్య (సహ-రుణగ్రహీత 1)	తేది: 17-08-2026/ రూ. 27,11,058/- (రూ. ఇరవై ఏడు లక్షల పదకొండు వేల యాభై ఎనిమిది మాత్రమే) నిరర్థక ఆస్తి (08-08-2026)	ఫ్లాట్ నెం. ఎఫ్ 2, సర్వే నెం. 32 3పి, మొదటి అంతస్తు, కేపీఆర్ క్యాజిల్, గోపాలపట్నం, సర్వే నెం. 32 3పి, సింహాచలం రైల్వే స్టేషన్ రోడ్, రవీంద్ర నగర్, విశాఖపట్నం, ల్యాండ్‌మార్క్: స్మశానవాటిక, నగరం: విశాఖపట్నం, పిన్: 530027, రాష్ట్రం: ఆంధ్రప్రదేశ్, దేశం: భారతదేశం

పైన పేర్కొన్న విధంగా సదరు రుణగ్రహీతలు పిఎఫ్ఎల్‌కు చెల్లింపు చేయడంలో విఫలమైతే, ఖర్చులు మరియు పరిణామాలకు సంబంధించిన పూర్తి నష్టభయంతో, చట్టంలోని సెక్షన్ 13(4) మరియు వర్తించే నిబంధనల ప్రకారం పిఎఫ్ఎల్ పైన పేర్కొన్న హామీగా ఉంచిన ఆస్తులపై చర్య తీసుకుంటుంది. పిఎఫ్ఎల్ యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, అమ్మకం, లీజు లేదా మరే ఇతర మార్గంలోనైనా పైన పేర్కొన్న ఆస్తులను బదిలీ చేయడం చట్టం ప్రకారం సదరు రుణగ్రహీతలకు నిషేధించబడింది. సదరు చట్టంలోని లేదా దాని కింద రూపొందించిన నిబంధనలను ఉల్లంఘించిన లేదా ఉల్లంఘించడానికి ప్రేరేపించిన ఏ వ్యక్తి అయినా, చట్టం ప్రకారం జైలు శిక్ష మరియు/ లేదా జరిమానాకు బాధ్యత వహిస్తారు.

తేది: సెప్టెంబర్ 09, 2026,
స్థలం : విశాఖపట్టణం

సం/- (అధీకృత అధికారి),
పిరమల్ ఫైనాన్స్ లిమిటెడ్

హిందూజ హౌజింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
HINDUJA HOUSING FINANCE LIMITED కార్పొరేట్ ఆఫీస్ 167-169, రెండవ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట, చెన్నై-60015.

అనుబంధం-IV-A
(రూల్ 8(6) నిబంధనలను చూడుము)

శ్రీ రఘు బి ఎస్ (ZRM), మొబైల్ నెం: 9886273806, శ్రీ ఎమ్. రామకృష్ణమూర్తి (RLM), మొబైల్ నెం: 9515154512.

ఈ-వేలం కమ్ సేల్ కొరకు బహిరంగ నోటీసు (అపెండిక్స్ - IV A) (రూల్ 8(6) & రూల్ 9(1))

'సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002' (ఇకపై "చట్టంగా పేర్కొనబడుతుంది) కింద శ్రీ హిందూజ హౌజింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్) దాని కార్పొరేట్ ఆఫీస్: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట, చెన్నై - 600 015 మరియు ప్రాంతీయ కార్యాలయం: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్- డోర్ నెం. 54-16-3/1, 3వ అంతస్తు, సెంట్రల్ ఎక్సైజ్ కాలనీ, రోడ్ నెం.1, లయోలా కాలేజ్ మెయిన్ గేట్ సమీపంలో, విజయవాడ-520008 వారికి తనకా పెట్టిన స్థిరాస్తి అమ్మకం. అయితే, హెచ్‌హెచ్‌ఎఫ్ యొక్క అధీకృత అధికారి (ఎఓ) క్రింద తెలిపిన రుణ మొత్తాన్ని రాబట్టుకోబడానికి క్రింద తెలిపిన ఆస్తులను "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే & అక్కడ ఏముందో అది" ప్రాతిపదికన విక్రయించెదరు. వెబ్‌సైట్ www.bankeauction.com లో ఇచ్చిన ఇ-వేలం ప్లాట్‌ఫారం ద్వారా దిగువ సంతకముదారుచే అమ్మకం నిర్వహించబడును.

ఆస్తి తనిఖీ తేది : 05/10/2026న 11.00గం॥లు-14.00 గం॥లు | బయానా చివరి తేదీ : 12/10/2026న సా.5.00గం॥ల వరకు
ఇ-వేలం తేదీ/ సమయం : 13/10/2026న 11.00గం॥లు-13.00 గం॥లు | బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/-

	రుణగ్రహీత (లు)/ సహ-రుణగ్రహీత(లు)/ హామీదారు(లు)	స్వాధీనత తేది / డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం	రిజర్వు ధర / బయానా (ఇ.యం.డి)	నాటికి చెల్లించాల్సిన బకాయి మొత్తం
1	1. శ్రీ నాగేంద్ర మేలిపాక, 2. శ్రీమతి గంగయమ్మ మేలిపాక, నివాసం: డోర్ నెం. 2-25, సర్వే నెం. 137-1, చింతలూరు గ్రామం, మాడుగుల మండలం, అనకాపల్లి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 531028.లోన్ నంబర్: AP/VKP/CDVR/A000000073	03/12/2025 11-08-2025 & 5,27,246/-	రూ.10,98,900/- రూ. 1,09,890/-	07/09/2026 రూ.5,64,117/-

తాకట్టు పెట్టిన ఆస్తి వివరాలు : అనకాపల్లి జిల్లా, మాడుగుల ఎస్.ఆర్.ఓ రిజిస్ట్రేషన్ సబ్-డిస్ట్రిక్ట్ పరిధి, మాడుగుల మండలం, చింతలూరు గ్రామం మరియు గ్రామ పంచాయతీ నందు, గ్రామకంఠం సర్వే నం. 137/1 లో గల డోర్ నెం. 2-225 సమీపంలో 61.50 చదరపు గజములు లేదా 51.66 చదరపు మీటర్ల విస్తీర్ణపు స్థలం మరియు గ్రౌండ్ ఫ్లోర్‌లో 553.5 చదరపు అడుగుల బిల్ట్-అప్ ఏరియాతో నిర్మితమైన ఆర్.సి.సి నివాస భవనం, సరిహద్దులు: తూర్పున: యల్లాపు కొండబాబు ఆర్.సి.సి స్లాబ్ ఇల్లు, పశ్చిమాన: మట్టా అప్పారావు ఆర్.సి.సి స్లాబ్ ఇల్లు, ఉత్తరాన: గ్రామపంచాయతీ సిసి రోడ్డు, దక్షిణాన: మేలిపాక మహాలక్ష్మి ఆర్.సి.సి స్లాబ్ ఇల్లు.

	రుణగ్రహీత (లు)/ సహ-రుణగ్రహీత(లు)/ హామీదారు(లు)	స్వాధీనత తేది / డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం	రిజర్వు ధర / బయానా (ఇ.యం.డి)	నాటికి చెల్లించాల్సిన బకాయి మొత్తం
2	1. శ్రీ శ్యామ్ కుమార్ అది, 2. శ్రీమతి ఆది దుర్గాభవాని, నివాసం: డోర్ నెం. 000, బుచ్చెయ్యపేట మండలం, పి. కొనెంపూడి, కొండుపాలెం అగ్రహారం, అనకాపల్లి, ఆంధ్రప్రదేశ్ - 531026.లోన్ నంబర్: AP/VKP/NRPT/A 000000060	28/12/2025 11-08-2025 & 5,11,917/-	రూ.13,36,900/- రూ. 1,33,690/-	03/09/2026 రూ.5,06,348/-

తాకట్టు పెట్టిన ఆస్తి వివరాలు : అనకాపల్లి జిల్లా, చోడవరం ఎస్.ఆర్.ఓ రిజిస్ట్రేషన్ సబ్-డిస్ట్రిక్ట్ పరిధి, బుచ్చెయ్యపేట మండలం, కొండెంపూడి గ్రామం మరియు గ్రామ పంచాయతీ నందు, సర్వే నం. 27-, ఖాతా నెం. 187 లో గల డోర్ నెం. 1-130, అసెస్మెంట్ నెం. 130, ప్రస్తుత అసెస్మెంట్ నెం. 135, విద్యుత్ ఎస్సీ నెం. 000003 కలిగిన 295 చదరపు గజములు లేదా 247.800 చదరపు మీటర్ల విస్తీర్ణపు స్థలం మరియు 412 చదరపు అడుగుల బిల్ట్-అప్ ప్లింత్ ఏరియాతో కూడిన ఆర్.సి.సి స్లాబ్ ఇల్లు, సరిహద్దులు: ఉత్తరాన: ఆర్ అండ్ బి (ఎ&బి) రోడ్డు, దక్షిణాన: ఎగ్రికల్చర్ కు చెందిన ఖాళీ స్థలం, తూర్పున: గెడ్డ, పశ్చిమాన: ఆది నూకరాజుకు చెందిన ఖాళీ స్థలం.

	రుణగ్రహీత (లు)/ సహ-రుణగ్రహీత(లు)/ హామీదారు(లు)	స్వాధీనత తేది / డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం	రిజర్వు ధర / బయానా (ఇ.యం.డి)	నాటికి చెల్లించాల్సిన బకాయి మొత్తం
3	1. కుమారి గుమ్మడి గంగ, 2. శ్రీ గొమ్మడి గణేష్, నివాసం: డోర్ నెం. 7-6, వొమ్మవరం, ఎస్. రాయవరం మండలం, అనకాపల్లి, వొమ్మవరం, రూరల్, ఆంధ్రప్రదేశ్ - 531060.లోన్ నంబర్: AP/VKP/ANAK/A 000000220	30/07/2025 14-05-2025 & 7,76,398/-	రూ.15,49,400/- రూ. 1,54,940/-	07/09/2026 రూ.7,97,626/-

తాకట్టు పెట్టిన ఆస్తి వివరాలు : అనకాపల్లి జిల్లా, నక్కపల్లి ఎస్.ఆర్.ఓ రిజిస్ట్రేషన్ సబ్-డిస్ట్రిక్ట్ పరిధి, విశాఖపట్నం జిల్లా (పూర్వపు), ఎస్. రాయవరం మండలం, వొమ్మవరం రెవెన్యూ గ్రామం మరియు పంచాయతీ నందు, సర్వే నం. 160 లో గల డోర్ నెం. 3-374 సమీపంలో 194.22 చదరపు గజములు లేదా 162.39 చదరపు మీటర్ల విస్తీర్ణపు స్థలం, సరిహద్దులు: తూర్పున: గోరింట్ల గంగరాజు స్థలం, పశ్చిమాన: రెడ్డిపల్లి అప్పారావు స్లాబ్ ఇల్లు, ఉత్తరాన: దారి (పాత్‌వే), దక్షిణాన: షేక్ సైదులు స్థలం.

	రుణగ్రహీత (లు)/ సహ-రుణగ్రహీత(లు)/ హామీదారు(లు)	స్వాధీనత తేది / డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం	రిజర్వు ధర / బయానా (ఇ.యం.డి)	నాటికి చెల్లించాల్సిన బకాయి మొత్తం
4	1. కుమారి కుమారి పేదాపుడి, 2. శ్రీమతి దినేష్ పేదాపుడి, నివాసం: డోర్ నెం. 0-0, రోలుగుంట మండలం, భీనా భూపాల పట్నం, విశాఖపట్నం, రూరల్, నర్సీపట్నం, ఆంధ్రప్రదేశ్ - 531116. లోన్ నంబర్: AP/VKP/ANAK/A0 00000090	28/12/2025 11-08-2025 & 7,42,525/-	రూ.13,21,000/- రూ. 1,32,100/-	03/09/2026 రూ.8,59,732/-

తాకట్టు పెట్టిన ఆస్తి వివరాలు : అనకాపల్లి జిల్లా, నర్సీపట్నం ఎస్.ఆర్.ఓ రిజిస్ట్రేషన్ సబ్-డిస్ట్రిక్ట్ పరిధి, విశాఖపట్నం (పూర్వపు), రోలుగుంట మండలం, బెన్నభూపాలపట్నం గ్రామం నందు, సర్వే నం. 127 లో గల డోర్ నెం. 2-23 సమీపంలో 129 చదరపు గజములు లేదా 107.84 చదరపు మీటర్ల విస్తీర్ణపు స్థలం మరియు గ్రౌండ్ ఫ్లోర్‌లో 534 చదరపు అడుగుల నిర్మిత స్థలం, సరిహద్దులు: తూర్పున: ఎత్తుల గజ్జమ్మకు చెందిన ఖాళీ స్థలం, పశ్చిమాన: కోట రామకృష్ణ ఆర్.సి.సి స్లాబ్ ఇల్లు, ఉత్తరాన: పంచాయతీ సిసి రోడ్డు, దక్షిణాన: ఏలూసూరి భోగేశు ఆర్.సి.సి స్లాబ్ ఇల్లు.

చెల్లింపు విధానం:అన్ని చెల్లింపులు విజయవాడలో చెల్లించదగిన విధంగా Hinduja Housing Finance Limited పేరిట తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా గానీ లేదా లు GS/ NEFT ద్వారా గానీ చెల్లించవలెను. బ్యాంక్ ఖాతా వివరాలు క్రింది విధంగా ఉన్నాయి: · ఎ) ఖాతాదారుని పేరు: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి సి) ఖాతా నంబర్: పైన పేర్కొనబడినది డి) ఐఎఫ్‌ఎస్‌సి కోడ్: HDFC0004989

ఆన్‌లైన్ ఈ-వేలం అమ్మకపు నిబంధనలు & షరతులు: 1.ఆస్తిని "ఎక్కడ ఉందో ఎలా ఉందో అలాగే, ఏది ఎలా ఉందో అలాగే & ఎటువంటి బాధ్యత లేకుండా" విక్రయించబడుతోంది.కావున ఈ అమ్మకం ఎటువంటి వారంటీలు మరియు పరిహారాలు లేకుండా జరుగుతుంది. 2.ఈ-వేలం అమ్మకపు నోటీసులో పేర్కొన్న ఆస్తి వివరాలు (విస్తీర్ణం మరియు కొలతలు మొదలైనవి) సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ఉత్తమ సమాచారం మేరకు ఇవ్వబడ్డాయి. వీటిలోని ఏవైనా లోపాలు, తప్పుడు ప్రకటనలు లేదా మిస్సింగ్‌లకు సెక్యూర్డ్ క్రెడిటార్ బాధ్యత వహించరు. వాస్తవ విస్తీర్ణం మరియు కొలతలు భిన్నంగా ఉండవచ్చు. 3.సెక్యూర్డ్ క్రెడిటార్ జారీ చేసిన ఈ-వేలం సేల్ నోటీసు సాధారణ ప్రజానీకం నుండి బిడ్‌లను ఆహ్వానించడానికి మాత్రమే, ఇది సెక్యూర్డ్ క్రెడిటార్ తరపున ఎటువంటి నిబద్ధత లేదా ప్రాతినిధ్యంగా పరిగణించబడదు. ఆసక్తిగల బిడ్డర్లు బిడ్/లు దాఖలు చేసే ముందు సెక్యూర్డ్ క్రెడిటార్ వద్ద ఉన్న టైటిల్ డీడ్‌ల కాపీలను పరిశీలించాలని మరియు ఆస్తి యొక్క టైటిల్, ప్రస్తుత స్థితి, ఆస్తిపై ఉన్న క్లెయిమ్‌లు/బకాయిల గురించి స్వతంత్రంగా తగిన పరిశీలన/విచారణ చేసుకోవాలని సూచించడమైనది. 4.వేలం/బిడ్డింగ్ అనేది కేవలం https://www.bankeauctions.com వెబ్‌సైట్ ద్వారా లేదా సర్వీస్ ప్రొవైడర్ ఎం/ఎస్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అందించే ఈ-వేలం ప్లాట్‌ఫామ్ ద్వారా "ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ పద్ధతి" లో మాత్రమే నిర్వహించబడుతుంది. వారే ఈ వేలం ప్రక్రియ మొత్తాన్ని ఏర్పాటు చేసి సమన్వయం చేస్తారు. 5.బిడ్డర్లు తమకు అనుకూలమైన ప్రదేశం నుండి ఈ-వేలంలో పాల్గొని బిడ్డింగ్ చేయవచ్చు. ఇంటర్నెట్ కనెక్టివిటీని బిడ్డర్ స్వయంగా చూసుకోవాలి. ఇంటర్నెట్ కనెక్టివిటీ సమస్యలు, నెట్‌వర్క్ లోపాలు, సిస్టమ్ క్రాష్ కావడం, విద్యుత్ వైఫల్యం మొదలైన వాటికి సెక్యూర్డ్ క్రెడిటార్ లేదా సర్వీస్ ప్రొవైడర్ బాధ్యత వహించరు. 6.వివరాలు, సహాయం, విధానం మరియు ఆన్‌లైన్ బిడ్డింగ్ కోసం కాబోయే బిడ్డర్లు సర్వీస్ ప్రొవైడర్ ఎం/ఎస్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ప్లాట్ నెం. 68, 3వ అంతస్తు, సెక్టార్ 44, గుర్గావ్, హర్యానా - 122003 (ఫోన్ నెం. 7291981124, 25, 26, సపోర్ట్ ఈమెయిల్: Support@bankeauctions.com శ్రీ పి. ధరణి కృష్ణ, మొబైల్: 9948182222, ఈమెయిల్: andhra@c1india.comను సంప్రదించవచ్చు. 7.ఈ-వేలంలో పాల్గొనడానికి ఆసక్తి గల బిడ్డర్లు ముందుగానే https://www.bankeauctions.com నందు తమ పేరును నమోదు చేసుకుని, యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్ పొందాలి. సర్వీస్ ప్రొవైడర్ నుండి పాస్‌వర్డ్ అందిన వెంటనే బిడ్డర్లు దానిని మార్చుకోవాలని సూచించడమైనది. 8.ఈ-వేలంలో పాల్గొనడానికి బిడ్డర్లు రిజర్వ్ ధరలో 10% మొత్తాన్ని తిరిగి చెల్లించదగిన బయానా రూపంలో డిమాండ్ డ్రాఫ్ట్ (DD)/NEFT/RTGS ద్వారా "Hinduja Housing Finance Limited" పేరిట 12-10-2026 నాటికి లేదా అంతకంటే ముందుగా చెల్లించాలి. 9.నిర్దేశిత ఫారమ్‌లో పూరించిన బిడ్ ఫారమ్ (https://www.bankeauctions.com లో లభిస్తుంది) తో పాటు ఇ.ఎం.డి కొరకు తీసిన డిమాండ్ డ్రాఫ్ట్‌ను ఒక సీల్డ్ కవర్‌లో ఉంచి, అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, రీజినల్ ఆఫీస్ డోర్ నెం. 54-16-3/1, 3వ అంతస్తు, సెంట్రల్ ఎక్సైజ్ కాలనీ, రోడ్ నెం.1, లయోలా కాలేజ్ మెయిన్ గేట్ సమీపంలో, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 520008 చిరునామాకు 12-10-2026 సాయంత్రం 5:00 గంటలలోపు చేరేలా సమర్పించాలి. ఆ సీల్డ్ కవర్ పై "పైన పేర్కొన్న రుణ ఖాతా నంబర్ మరియు రుణగ్రహీత పేరుకు సంబంధించిన ఆస్తి ఈ-వేలంలో పాల్గొనుటకు బిడ్" అని స్పష్టంగా రాయాలి. 10.ఇ.ఎం.డి తో కూడిన బిడ్‌ల సమర్పణ గడువు ముగిసిన తర్వాత, అధీకృత అధికారి బిడ్‌లను పరిశీలించి, అర్హత గల బిడ్డర్ల వివరాలను (రిజర్వ్ ధర కంటే ఎక్కువ బిడ్ కోట్ చేసి, నిర్దేశిత ఇ.ఎం.డి ని సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించిన వారిని) సర్వీస్ ప్రొవైడర్ ఎం/ఎస్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌కు ధృవీకరిస్తారు. తద్వారా వారు మాత్రమే ఈ-వేలం నోటీసులో పేర్కొన్న తేదీ మరియు సమయాలలో ఆన్‌లైన్ ఇంటర్-సే బిడ్డింగ్/వేలంలో పాల్గొనడానికి అనుమతించబడతారు. 11.అర్హులైన బిడ్డర్ల మధ్య ఇంటర్-సే బిడ్డింగ్ వారు కోట్ చేసిన అత్యధిక బిడ్ మొత్తం నుండి ప్రారంభమవుతుంది. ఈ ప్రక్రియలో ప్రతిసారీ 10 నిమిషాల పాటు అపరిమిత పొడిగింపు ఉంటుంది; అనగా ముగింపు సమయానికి చివరి 10 నిమిషాలలోపు ఏదైనా కొత్త బిడ్ దాఖలైతే, వేలం ముగింపు సమయం ఆటోమేటిక్‌గా మరో 10 నిమిషాలు పొడిగించబడుతుంది. 12. ఒకసారి దాఖలు చేసిన బిడ్‌ను రద్దు చేయడం లేదా ఉపసంహరించుకోవడం సాధ్యం కాదు. బిడ్డర్‌కు కేటాయించిన యూజర్ ఐడి నుండి వచ్చే అన్ని బిడ్‌లు ఆ బిడ్డర్ ద్వారానే దాఖలు చేయబడినట్లుగా పరిగణించబడుతుంది. 13.ఈ-వేలం ముగిసిన వెంటనే, అత్యధిక బిడ్ వేసిన బిడ్డర్ తాను కోట్ చేసిన తుది బిడ్ మొత్తాన్ని ఈమెయిల్ auction@hindujahousingfinance.com ద్వారా అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, రీజినల్ ఆఫీస్ డోర్ నెం. 54-16-3/1, 3వ అంతస్తు, సెంట్రల్ ఎక్సైజ్ కాలనీ, రోడ్ నెం.1, లయోలా కాలేజ్ మెయిన్ గేట్ సమీపంలో, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 520008 మరియు సర్వీస్ ప్రొవైడర్ ఇద్దరికీ ధృవీకరిస్తూ పంపాలి. 14.విజయవంతమైన బిడ్డర్ వేలం పూర్తయిన రోజే బిడ్ మొత్తంలో 25% (ఇ.ఎం.డి తో కలిపి) డిపాజిట్ చేయాలి. మిగిలిన 75% బ్యాలెన్స్ మొత్తాన్ని వేలం తేదీ నుండి 15 రోజులలోపు DD/Pay Order/NEFT/RTGS/Cheque ద్వారా "Hinduja Housing Finance Limited" పేరిట చెల్లించాలి. 15. నిర్దేశిత గడువులోగా విజయవంతమైన బిడ్డర్/కొనుగోలుదారు పైన పేర్కొన్న మొత్తాలను చెల్లించడంలో విఫలమైతే, సదరు అమ్మకం రద్దు చేయబడుతుంది మరియు అప్పటికే చెల్లించిన మొత్తం (ఇ.ఎం.డి తో సహా) జప్తు చేయబడుతుంది, అలాగే ఆస్తిని తిరిగి వేలానికి ఉంచుతారు. 16.విజయవంతమైన బిడ్డర్ అభ్యర్థన మేరకు, బిడ్ బ్యాలెన్స్ మొత్తాన్ని జమ చేయడానికి అధీకృత అధికారి తన స్వంత విచక్షణ మేరకు వ్రాతపూర్వకంగా మరింత గడువును మంజూరు చేయవచ్చు. 17. విజయవంతమైన బిడ్డర్ అమ్మకపు ధరలో 1% మొత్తాన్ని టి.డి.ఎస్ (TDS- సేల్ ప్రొసీడ్స్ నుండి) రూపంలో చెల్లించి, ఆ టి.డి.ఎస్ సర్టిఫికెట్‌ను అధీకృత అధికారికి సమర్పించాలి. మిగిలిన అమ్మకపు మొత్తాన్ని (1% టి.డి.ఎస్ మినహాయించిన తర్వాత) డిపాజిట్ చేయాలి. అధీకృత అధికారి ఆఫర్‌ను ఆమోదించిన 15 పని దినాలలోపు లేదా అధికారి పొడిగించిన గడువులోపు ఇ.ఎం.డి ని సర్దుబాటు చేయాలి; లేనియెడల బయానా మొత్తం జప్తు చేయబడుతుంది. 18. సేల్ సర్టిఫికెట్ జారీ చేయడానికి ముందే మున్సిపల్ / పంచాయతీ పన్నులు, విద్యుత్ ఛార్జీల బకాయిలు (ఏవైనా ఉంటే) మరియు ఇతర ప్రభుత్వ లేదా స్థానిక సంస్థల బకాయిలను విజయవంతమైన బిడ్డరే చెల్లించాలి. ఆస్తికి సంబంధించిన అన్ని చట్టబద్ధమైన బకాయిలను పరిగణనలోకి తీసుకునే బిడ్‌లను దాఖలు చేయాలి. 19.పూర్తి కొనుగోలు ధర/బిడ్ మొత్తం డిపాజిట్ చేసి, అన్ని పన్నులు/ఛార్జీలు చెల్లించినట్లు తగిన రశీదులను సమర్పించిన తర్వాత మాత్రమే అధీకృత అధికారి విజయవంతమైన బిడ్డర్ పేరిట సేల్ సర్టిఫికెట్ జారీ చేస్తారు. 20.కన్వేయెన్స్ (యాజమాన్య బదిలీ), స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు మరియు ఇతరత్రా సంబంధిత చట్టబద్ధమైన ఖర్చులన్నింటినీ వేలంలో కొనుగోలు చేసినవారే భరించాలి. 21.ఎటువంటి కారణం తెలపకుండానే ఈ-వేలం ప్రక్రియను వాయిదా వేసే లేదా రద్దు చేసే పూర్తి హక్కు అధీకృత అధికారికి ఉంది. ఒకవేళ నిర్దేశిత ఈ-వేలం తేదీ కంటే ముందు 30 రోజుల వ్యవధికి మించి వేలం వాయిదా పడితే, ఆ వివరాలు సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్‌లో ప్రదర్శించబడతాయి. 22.అధీకృత అధికారి నిర్ణయమే అంతిమమైనది, దానికి అందరూ కట్టుబడి ఉండాలి మరియు దానిని ఎవరూ ప్రశ్నించడానికి వీలులేదు. 23.బిడ్ దాఖలు చేసిన బిడ్డర్లందరూ ఈ-వేలం అమ్మకపు నిబంధనలు మరియు షరతులను పూర్తిగా చదివి, అర్థం చేసుకుని, వాటికి కట్టుబడి ఉన్నట్లుగానే పరిగణించబడుతుంది. 24.మరిన్ని వివరాలు మరియు సందేహాల కొరకు అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్: RLM - శ్రీ ఎం. రామకృష్ణమూర్తి (మొబైల్: 9515154512), ZCM - శ్రీ రఘు బి ఎస్ (మొబైల్: 9886273806) లను సంప్రదించవచ్చు. 25.సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) నిబంధనల ప్రకారం, పైన పేర్కొన్న తేదీ/స్థలంలో వేలం నిర్వహించడంపై సదరు లోన్ ఖాతాకు చెందిన రుణగ్రహీత / తాకట్టుదారుడు / గ్యారంటర్లకు ఈ ప్రకటన 30 (ముప్పై) రోజుల చట్టబద్ధమైన నోటీసుగా కూడా వర్తిస్తుంది.

ప్రత్యేక సూచనలు/హెచ్చరిక: బిడ్డర్లు తమ స్వంత ప్రయోజనాల దృష్ట్యా చివరి నిమిషాల్లో/సెకన్లలో బిడ్డింగ్ చేయడాన్ని నివారించాలి. చివరి క్షణంలో బిడ్డర్ వైపు నుండి జరిగే ఎలాంటి సాంకేతిక లోపాలు/వైఫల్యాలకు (ఇంటర్నెట్ సమస్య, విద్యుత్ నిలిచిపోవడం మొదలైనవి) హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ గానీ లేదా సర్వీస్ ప్రొవైడర్ గానీ బాధ్యత వహించవు. అటువంటి ఆకస్మిక పరిస్థితులను ఎదుర్కోవడానికి బిడ్డర్లు తగిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లను (బ్యాకప్ పవర్ సప్లై వంటివి) ముందుగానే సిద్ధం చేసుకోవాలని కోరడమైనది.

ప్రదేశం:విజయవాడ, తేదీ: 08-09-2026
సం/- అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ కొరకు

JM Financial
జెఎమ్ ఫైనాన్షియల్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్
కార్పొరేట్ గుర్తింపు సంఖ్య: U67190MH2007PLC74287
సమోదిత కార్యాలయం: 7వ అంతస్తు, సినర్జీ, అప్పాసాహెబ్ మరాఠే మార్గ్, ప్రభాదేవి, ముంబై 400025
సంప్రదించవలసిన వ్యక్తి:: 1. పిరమల్ ఫైనాన్స్ లిమిటెడ్ - 022-69482444, 2. సింధూజా పిళ్లై - 022-6224 1676, వెబ్‌సైట్- www.jmfinancialarc.com.

ఇ-వేలం అమ్మకం ప్రకటన - తదుపరి అమ్మకం

పిరమల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఇప్పుడు పిరమల్ ఫైనాన్స్ లిమిటెడ్ ("PFL"), సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("SARFAESI ACT") లోని సెక్షన్ 5 (1) (b) కింద, JMFARC-అరణ్య - ట్రస్ట్ యొక్క ట్రస్టీగా వ్యవహరిస్తున్న JMFARC (JM) (ఇక్కడ అసైనీగా సూచించబడింది) కు అనుకూలంగా, మార్చి 29, 2023 నాటి అప్పగింత ఒప్పందం ("అప్పగింత ఒప్పందం") ద్వారా, రుణాల సముదాయాన్ని (కింద పేర్కొన్న రుణాలతో సహా), దానిపై సృష్టించబడిన అంతర్లీన సెక్యూరిటీ ఇంటరెస్ట్‌తో పాటు, దానిపై ఉన్న అన్ని హక్కులు, టైటిల్ మరియు ఆసక్తిని అప్పగించింది. ఈ అప్పగింత/సేవా ఒప్పందం ద్వారా అన్ని కార్యాచరణ మరియు విధాన ప్రక్రియలను సులభతరం చేయడానికి, PFL సేవా ప్రదాత / సేకరణ ఏజెంట్‌గా వ్యవహరించడానికి అధికారం పొంది, నియమించబడిందని తెలియజేయడమైనది.
SARFAESI చట్టం, 2002 ప్రకారం రుణగ్రహీత(ల) నుండి రావలసిన బకాయి మొత్తాన్ని వసూలు చేయడం కోసం, సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క అధీకృత అధికారి ఈ క్రింద పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనం చేసుకున్న నేపథ్యంలో, స్వాధీనంలో ఉన్న, ఈ క్రింద వివరించిన స్థిరాస్తిని **'యథాతథ స్థితిలో', 'యథాతథంగా ఉన్నదాని ప్రకారం'** మరియు **'ఉన్నది ఉన్నట్లుగా'** అనే ప్రాతిపదికన కొనుగోలు చేయడానికి, ఈ క్రింద సంతకం చేసిన వారు ఆఫర్లను ఆహ్వానిస్తున్నారు, దీని వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి:

రుణ కోడ్/బ్రాంచ్/ రుణగ్రహీత(లు)/సహ-హామీదారు(లు) రుణగ్రహీత(లు)/	డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం	ఆస్తి చిరునామా-ఫైనల్	ధర రిజర్వ్	ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) (RPలో 10%)	బకాయి మొత్తం (31-08-2026)
Loan Code No.: 01600006977, విశాఖపట్నం (బ్రాంచ్), అనిల్ కుమార్ మల్లా (రుణగ్రహీత), అరుణ మల్లా (సహ రుణగ్రహీత 1)	తేదీ: 30-01-2023, రూ. 49,45,489/- (రూ. నలభై తొమ్మిది లక్షల నలభై ఐదు వేల నాలుగు వందల ఎనభై తొమ్మిది మాత్రమే)	ఆస్తి యొక్క మొత్తం భాగం, విస్తీర్ణం:- డ్యూప్లెక్స్ ఫ్లాట్, గ్రౌండ్ ఫ్లోర్‌లో ఫ్లాట్ నెం. G23 & మొదటి అంతస్తులో ఫ్లాట్ నెం. 123, Y T R రెసిడెన్సీ, తల్లవలస గ్రామం & పంచాయతీ డిఫాల్ట్, ఆంధ్రప్రదేశ్, 531163. సరిహద్దులు ఈ విధంగా ఉన్నాయి:- **ఉత్తరం:**- ఫ్లాట్ నెం. G24 & 124, **దక్షిణం:**- ఓపెన్ టు స్కై, **తూర్పు:** సాధారణ కారిడార్, **పశ్చిమం:**- ఓపెన్ టు స్కై.	రూ. 25,70,000/- (రూ. ఇరవై ఐదు లక్షల డెబ్బై వేలు మాత్రమే)	రూ. 2,57,000/- (రెండు లక్షల యాభై ఏడు వేల రూపాయలు మాత్రమే)	రూ. 89,54,501/- (రూ. ఎనభై తొమ్మిది లక్షల యాభై నాలుగు వేల ఐదు వందల ఒకటి మాత్రమే)
Loan Code No.: 01600006756, విశాఖపట్నం (బ్రాంచ్), లక్ష్మణ్ శ్రీ హరి రాజు మంతెన (రుణగ్రహీత), విజయ లక్ష్మి మంతెన (సహ రుణగ్రహీత 1)	తేదీ: 30-01-2023, రూ. 25,51,820/- (రూ. ఇరవై ఐదు లక్షల యాభై ఒక్క వేల ఎనిమిది వందల ఇరవై మాత్రమే)	ఆస్తి యొక్క మొత్తం భాగం, విస్తీర్ణం :- ఫ్లాట్ నెం. 105, మొదటి అంతస్తు, వైటిఆర్ రెసిడెన్సీ, తల్లవలస గ్రామం & పంచాయత్, హెచ్‌పి పెట్రోల్ బంక్ సమీపంలో, డిఫాల్ట్, ఆంధ్రప్రదేశ్, పిన్ కోడ్-530001. **సరిహద్దులు :- ఉత్తరం :-** ఓపెన్ టు స్కై, **దక్షిణం :-** ఫ్లాట్ నెం. 106, **తూర్పు :-** ఓపెన్ టు స్కై, **పశ్చిమం :-** ఉమ్మడి కారిడార్.	రూ. 14,00,000/- (రూ. పద్నాలుగు లక్షలు మాత్రమే)	రూ. 1,40,000/- (రూ. లక్షా నలభై వేలు మాత్రమే)	రూ. 46,28,854/- (రూ. నలభై ఆరు లక్షల ఇరవై ఎనిమిది వేల ఎనిమిది వందల యాభై నాలుగు మాత్రమే)

ఇ-వేలం తేదీ: 25-09-2026, ఉదయం 11:00 నుండి మధ్యాహ్నం 01:00 వరకు (ప్రతి 5 నిమిషాలకు అపరిమిత పొడిగింపుతో)
బిడ్ సమర్పించడానికి చివరి తేదీ: 24-09-2026, సాయంత్రం 04:00 గంటల లోపు.
అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి https://www.jmfinancialarc.com//Home/Assetsforsale లేదా https://www.bankauctions.in లో అందించిన లింక్‌ను చూడండి.
SARFAESI చట్టం ప్రకారం రుణగ్రహీత/హామీదారు/తాకట్టుదారుకు చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం నోటీసు
పైన పేర్కొన్న రుణగ్రహీత/హామీదారుకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా, సెక్షన్ 13(2) నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని, వేలం తేదీకి ముందే, ఇప్పటి వరకు చేరిన వడ్డీతో సహా పూర్తిగా చెల్లించాలి. అలా చేయడంలో విఫలమైతే, ఆస్తి వేలం వేయబడుతుంది/అమ్మబడుతుంది మరియు ఏవైనా మిగిలిన బకాయిలు ఉంటే, వాటిని వడ్డీ మరియు ఖర్చులతో సహా రుణగ్రహీత/హామీదారు నుండి వసూలు చేయడం జరుగుతుంది.

తేదీ: సెప్టెంబర్ 09, 2026,
ప్రదేశం: విశాఖపట్నం

సం/- (అధీకృత అధికారి),
(అరణ్య - ట్రస్ట్)

Canara Bank
A Government of India Undertaking
सिंडिकेट Syndicate

ఎఆర్ఎమ్ బ్రాంచ్
హైదరాబాద్ సర్కిల్ కార్యాలయం, 10-3-163 &10-3-163/A, ప్లాట్ నెం. 85, రైల్ నిలయం ప్రక్కన, ఎస్. డి. రోడ్, సికింద్రాబాద్ - 500026.
ఇ-మెయిల్: cb2752@canarabank.com

విక్రయ నోటీసు

ఇ-ఆక్షన్ సేల్ నోటీస్ ఫర్ సేల్ ఆఫ్ ఇమ్మోవబుల్ ప్రాపర్టీస్ అండర్ ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 రీడ్ విత్ ప్రొవిజన్ టు రూల్ 8(6) అండ్ 9 ఆఫ్ ది సెక్యూరిటీస్ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002.

సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత(లు), తాకట్టుదారు(లు) మరియు హామీదారు(లు)కు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా, సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తాకట్టు/ఛార్జ్ చేయబడిన, క్రింద వివరించబడిన స్థిరాస్తులపై, కెనరా బ్యాంక్ యొక్క హైదరాబాద్‌లోని స్పెషలైజ్డ్ అసెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్ అధీకృత అధికారి నిర్మాణాత్మక స్వాధీనాన్ని తీసుకున్నారు. 31-08-2026 నాటికి ఉన్న రూ.12,27,58,876.36 (పన్నెండు కోట్ల ఇరవై ఏడు లక్షల యాభై ఎనిమిది వేల ఎనిమిది వందల డెబ్బై ఆరు రూపాయల ముప్పై ఆరు పైసలు మాత్రమే) బ్యాలెన్స్‌ను, దానికి అదనంగా 01-09-2026 నుండి అమలులోకి వచ్చే వడ్డీని మరియు దానిపై బ్యాంక్ ఛార్జీలు, ఖర్చులను వసూలు చేయడం కోసం, 29-09-2026న "ఉన్నది ఉన్నట్లుగా", "ఏది ఉంటే అది ఉన్నట్లుగా", మరియు "ఏది ఉంటే అది" అనే ప్రాతిపదికన "ఎటువంటి ఆధారం లేకుండా" అమ్మబడుతుంది. కెనరా బ్యాంక్ యొక్క స్పెషలైజ్డ్ అసెట్ రికవరీ మేనేజ్‌మెంట్ హైదరాబాద్ శాఖ (DP: 2752) కు, M/s కమలాక్షి మినరల్స్ ప్రైవేట్ లిమిటెడ్ (రుణగ్రహీత) మరియు హామీదారులు 1) శ్రీ చిన్నం రత్న కిరణ్ కిషోర్ మరియు 2) శ్రీమతి చిన్నం స్వాతి ల నుండి...

వేలం తేదీ మరియు సమయం : 29-09-2026, ఉదయం 11:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు (అమ్మకం ముగిసే వరకు ప్రతి 5 నిమిషాలకు అపరిమిత పొడిగింపుతో) ఎర్నెస్ట్ మనీ డిపాజిట్‌ను 28-09-2026న సాయంత్రం 5:00 గంటలలోపు జమ చేయాలి.

ఆస్తి వివరాలు మరియు పూర్తి వివరణ: తెలంగాణ రాష్ట్రం, సూర్యాపేట జిల్లా, హుజూర్‌నగర్ మండలం, హుజూర్‌నగర్ పంచాయతీ పరిధిలోని సర్వే నెం. 221/A1/1, బ్లాక్ నెం 1లో ఉన్న 0-24 గుంటల ఎకరాల (2904 చదరపు గజాలకు సమానమైన) వ్యవసాయేతర భూమి. (హక్కుదారుని పేరు: మెస్సర్స్ కమలాక్షి మినరల్స్ ప్రైవేట్ లిమిటెడ్) అమ్మకపు దస్తావేజు పత్రం నెం: 7045/2016 ప్రకారం సరిహద్దులు: ఉత్తరం: 40'నగర్ పంచాయతీ రోడ్డు, దక్షిణం: చాగంటి రాములమ్మ భూమి, తూర్పు: చాగంటి సుశీలమ్మ భూమి, పడమర: శంకరి హనుమంతరావు భూమి. అమ్మకపు దస్తావేజు పత్రం నెం: 7045/2016, తేదీ 25-11-2016, MODTD పత్రం నెం: 7370/2016, తేదీ 29-12-2016.

రిజర్వ్ ధర: రూ.2,46,84,000/- బిడ్ గుణిజాలు : రూ. 50,000/- ఈఎండీ: రూ. 24,68,400/-

బ్యాంకుకు తెలిసినంతవరకు ఎలాంటి ఆటంకాలు లేవు. అయినప్పటికీ, బిడ్ సమర్పించే ముందు, కాబోయే బిడ్డర్లు ఆస్తులపై ఉన్న ఆటంకాలు, ఆస్తుల యాజమాన్య హక్కు, ఖాళీ స్థలం యొక్క సరిహద్దుల గుర్తింపు, ఆస్తులకు సంబంధించిన క్లెయిమ్‌లు/హక్కులు/బకాయిల గురించి స్వయంగా విచారణ చేసుకోవాలి.
అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ (www.canarabank.com)లో అందించిన "ఇ-వేలం" లింక్‌ను చూడండి లేదా ఏదైనా పనిదినంలో కార్యాలయ వేళల్లో చీఫ్ మేనేజర్ శ్రీ వి. సందీప్ కుమార్, ARM బ్రాంచ్, కెనరా బ్యాంక్, ఫోన్ నెం. 040-27725283 మరియు ఇ-మెయిల్: cb2752@canarabank.comను సంప్రదించండి.

పైన పేర్కొన్న మిగిలిన అమ్మకపు ధరను (EMD మొత్తం కాకుండా) విజయవంతమైన బిడ్డర్, కెనరా బ్యాంక్, అసెట్ రికవరీ మేనేజ్‌మెంట్ హైదరాబాద్ బ్రాంచ్, IFSC Code : CNRB0002752 వారి ఖాతా నెం. 209272434 కు RTGS/NEFT ద్వారా చెల్లించాలి. వర్తించే విధంగా రవాణా, స్టాంప్ డ్యూటీ మరియు రిజిస్ట్రేషన్, GST మొదలైన అన్ని ఛార్జీలను విజయవంతమైన బిడ్డర్ మాత్రమే భరించాలి.

వేలం విధానం: ఇ-వేలం
వేలం సేవా ప్రదాత వివరాలు: మెస్సర్స్. పిఎస్‌బి అలయన్స్ (బాంక్‌నెట్)
సంప్రదించవలసిన మొబైల్ నెం. 8291220220 ఇ-మెయిల్: support.BAANKNET@psballiance.com వెబ్‌సైట్: www.baanknet.com
ఆస్తి/ఆస్తులను పరిశీలించగల తేదీ & సమయం: 25-09-2026 ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల మధ్య.

తేదీ: 07-09-2026 ప్రదేశం: హైదరాబాద్
సం/-అధీకృత అధికారి, కెనరా బ్యాంక్